బడా కార్ల కంపెనీలకు కొరుకుడుపడని భారత మార్కెట్

- అమ్మకాలు ఒక శాతం లోపే
- తిరుగులేని మారుతీ సుజుకి

న్యూఢిల్లీ: భారత్ దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత పైస్థాయి మధ్యతరగతి వేగంగా వృద్ధి చెందుతున్న దేశం. ఇలాంటి దేశంలో కార్ల అమ్మకాలు జోరుందుకుంటాయని బహుళజాతి కంపెలన్నీ భావించాయి. దీంతో వేల కోట్ల పెట్టుబడి పెట్టి భారత్ కార్ల మార్కెట్‌లోకి దిగాయి. కార్లను ఇక్కడే ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి. కానీ నేటికి వీటికి భారత్ మార్కెట్ తీరు అంతుచిక్కడం లేదు. భారత్‌లో దాదాపు 17 కార్ల తయారీ సంస్థలు ఉండగా కేవలం నాలుగు కంపెనీలు మొత్తం కార్ల మార్కెట్‌లో 75 శాతం వాటా కలిగి ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్‌లో కార్లు అమ్మడం కష్టమనే భావనకు కొన్ని కంపెనీలు వచ్చేస్తున్నాయి.

భారత్ మార్కెట్ నుంచి వైదొలిగిన జీఎం

గత రెండు దశాబ్దాలుగా భారత్‌లో కార్లను అమ్ముతున్న జనరల్ మోటర్స్ గత నెల చెతులేత్తేసిసింది. భారత్ మార్కెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పూనె వద్ద ఉన్న తమ యూనిట్ నుంచి కేవలం ఎగుమతులు మాత్రమే చేస్తామని తెలిపింది. గత ఏడాదిలో భారత్‌లో జనరల్ మోటార్స్ కేవలం 25 వేల కార్లను మాత్రమే అమ్మగలిగింది. అంటే మొత్తం మార్కెట్ షేర్‌లో ఒక శాతం కన్నా తక్కువే. జీఎం మోటార్స్ లాగే మిగిలిన బహుళజాతి సంస్థల కార్ల పరిస్థితి కూడా ఉంది. పేరుకు పెద్ద బ్రాండ్, విస్తృతంగా వ్యాపార ప్రకటనలు, ఇప్పటికే వేల కోట్లలో పెట్టుబడులు పెట్టినా కార్లను మాత్రం అమ్మలేకపోతున్నాయి. 2007లో ఆరు వేల కోట్ల పెట్టుబడితో భారత్ మార్కెట్‌లోకి వచ్చిన వొక్స్‌వాగన్ గత ఏడాది దేశీయంగా కేవలం 50వేల కార్లను మాత్రమే అమ్మగలిగింది. 2001లో భారత్‌లోకి ప్రవేశించిన స్కోడా పరిస్థితిలోనూ ఎటువంటి మార్పు లేదు. ఏడాదికి కేవలం 13 వేల యూనిట్లను మాత్రమే అమ్మగలుగుతోంది. ఫిగో, ఎకోస్పోర్ట్స్ లాంటి విజయవంతమైన బ్రాండ్లను కలిగిన ఫోర్డ్ పరిస్థితి పైన పేర్కొన్న వాటికన్నా కొంచెం బాగానే ఉన్నా మొత్తం అమ్మకాల్లో ఈ కంపెనీ మాటా మూడు శాతం మాత్రమే. ఇక ఫియట్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. రెండోసారి లేటేస్ట్‌గా మళ్లీ మార్కెట్‌లోకి వచ్చిన ఫియట్ గత ఏడాదిలో కేవలం ఐదు వేల ఆరు వందల యూనిట్లను మాత్రమే అమ్మగలిగింది.

మారుతి సుజికిదే అగ్రస్థానం

ఎన్ని కంపెనీలు వచ్చినా భారత్‌లో మారుతీ సుజికికి మాత్రం పోటీ ఇవ్వలేకపోతున్నాయి. ప్రపంచ స్థాయిలో పదో ర్యాంక్‌లో ఉన్న మారుతీ, భారత్‌లో మాత్రం నెంబర్ వన్ స్థానంలో ఉంది. ఎక్కువగా చిన్న కార్లను అమ్మే మారుతీ సుజుకీ భారత్ లోని మొత్తం మార్కెట్ షేర్‌లో 47 శాతం వాటాను కలిగి ఉంది. హుండయ్ మోటార్స్‌తో కలిపి 65 శాతం మార్కెట్‌ను కల్గి ఉంది. కార్ల మార్కెట్‌లో ఒకే సంస్థకు ఇంత భారీ స్థాయిలో వాటా ఉండడం ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. అయితే రెండు కారణాలు మిగిలిన కంపెనీలకు రానున్న కాలంలో అనుకూలంగా మారే అవకాశాలున్నాయి. భారత ప్రభుత్వం చైనా లాగే కార్ల ద్వారా వెలువడే వాతారణ కాలుష్యాన్ని తగ్గించుకోవాలని భావిస్తోంది. అందుకోసం కొత్త టెక్నాలజీతో వచ్చే కార్లకు మాత్రమే అమ్ముకునే అవకాశాలు ఉంటాయి. బహుళజాతి కంపెనీలకు ఇదోక సానుకూల అంశం. దీంతోపాటు ఎలక్ట్రిక్ కార్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా భారత ప్రభుత్వం భావిస్తోంది. వీటికి తోడు వినియోగదార్ల వైఖరిలో మార్పు కనిపిస్తోంది. చిన్న కార్లు కాకుండా పెద్ద కార్లు వాడాలనే భావన పెరుగుతోంది. దీని వల్ల కూడా మిగిలిన కంపెనీల సేల్స్ పెరగవచ్చు.

వైదొగలడం అంత సులువు కాదు

జనరల్ మోటార్స్ వైదొలిగినట్లు మిగిలిన కంపెనీల భారత్ మార్కెట్ నుంచి వైదొలగడం అంత తేలిక కాదు. వాస్తవానికి ఈ కంపెనీల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లుగానే ఉంది. సేల్స్‌ను పెంచలేక వివిధ కంపెనీల సిఇవోలకు వారి ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారు. సేల్స్ పెద్దగా లేవు కదా అని భారత్ మార్కెట్ నుంచి వైదొలగలేవు. ఎందుకంటే భారత్ కార్ మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మార్కెట్. ప్రస్తుతం ఏడాదికి 30 లక్షల కార్లు అమ్ముడవుతుండగా రానున్న కాలంలో 2020 నాటికి ఆ సంఖ్య 50 లక్షలకు పెరుగుతుందనేది ఒక అంచనా. భారత్ మార్కెట్ నుంచి వైదొగలానికి జనరల్ మోటర్స్ నిర్ణయించుకున్న వెంటనే ఆ కంపెనీ సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు 25 శాతం పడిపోయాయి. మిగిలిన కంపెనీలకు కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. మొత్తంగా ప్రపంచ వ్యాప్తంగా కూడా బ్రాండ్ వాల్యూ పడిపోయే అవకాశముంది. అయితే ఈ కంపెనీల ప్రతినిధులు అశావాహ దృక్పథంతోనే ఉన్నారు. చైనాలో 40 వేల కార్లను అమ్మకాల నుంచి మొదలయి పదిలక్షల కార్ల అమ్మకాల వరకు వెళ్లారు. మెక్సికోలనూ ఇదే జరిగింది. భారత్‌లో కూడా అదే జరుగుతుందనే అశాభావంతో ఉన్నారు.

ఊరిస్తున్న భారత్

బహుళజాతి ఆటోమొబైల్ కంపెనీలు భారత్‌లో విఫలమవ్వడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి.

చిన్న కార్ల అడ్డు

భారత దేశంలో వాడే కార్లలో 70 శాతం చిన్న కార్లే వాడతారు. కానీ బహుళజాతి కార్ల కంపెనీలు అధికంగా పెద్ద కార్లను అమ్ముతున్నాయి.

కారు ధర

కారు ధర ఎంతనేది కూడా కొనుగోలులో కీలకంగా ఉంటుంది. భారతీయ వినయోగదారులు రేటు విషయంలో కచ్చితంగా ఉంటున్నారు. తక్కువ రేటుతో ఎక్కువ ప్రయోజనాలున్న కార్ల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇది బహుళజాతి కార్ల కంపెనీలకు పెద్ద అవరోధంగా మారింది.

వివిధ అభిరుచులు

దేశవ్యాప్తంగా ఉన్న భారతీయ కార్ల కొనుగోలు దార్లలో భిన్న అభిరుచులు ఉండడం కూడా ఒక కారణం. ఒక్కొ ప్రాంతంలో ఒక్కొ రకం కారుకు డిమాండ్ ఉండడం వల్ల భారత్ మొత్తం ఒకే మార్కెట్‌గా ఈ బహుళజాతి కంపెనీలకు అందుబాటులో ఉండడం లేదు. దీని వల్ల కార్ల అమ్మకాల్లో పెరుగుదల లేదు.

మారుతీ సుజుకీ ఆధిపత్యం

1980 నుంచి మారుతీ భారత్ మార్కెట్‌లో ఆధిపత్యాన్ని పెంచుకుంటూ వస్తోంది. మొత్తం భారత్ మార్కెట్‌లో 47 శాతం వాటాను కలిగిఉంది.

వొక్స్‌వాగన్

మార్కెట్ షేర్: 1.6%
భారత్‌లోకి రాక : 2007
పెట్టుబడి: రూ. 5,963 కోట్లు
మౌళికసదుపాయాలు: రెండు లక్షల సామర్థ్యంతో పూనెలో ఫ్యాక్టరీ
ఉద్యోగులు: 3,500
ఎగుమతులు: 86,852
దేశీయ అమ్మకాలు: 50,042
సేల్స్ నెట్ వర్క్: 105 నగరాల్లో 123 మంది డీలర్లు, 122 సర్వీసు సెంటర్లు

స్కోడా

మార్కెట్ షేర్: 0.45%
భారత్‌లోకి రాక :2001
మౌళికసదుపాయాలు: ఔరంగాబాద్‌లో యూనిట్
ఉద్యోగులు:800
దేశీయ అమ్మకాలు:13,712
సేల్స్ నెట్ వర్క్: 58 నగరాల్లో 66 అమ్మక కేంద్రాలు, 67 సర్వీసు సెంటర్లు

ఫోర్డ్

మార్కెట్ షేర్: 3%
భారత్‌లోకి రాక : 1998
పెట్టుబడి: రూ.12,888కోట్లు
మౌళికసదుపాయాలు: చెన్నై, గుజరాత్‌లలో ఫ్యాక్టరీలు
ఉద్యోగులు: 14,000
ఎగుమతులు: 1,58,469
దేశీయ అమ్మకాలు: 91,405
సేల్స్ నెట్ వర్క్: 200 నగరాల్లో 376 సేల్స్, సర్వీసు కేంద్రాలు

ఫియట్

మార్కెట్ షేర్:0.0018%
భారత్‌లోకి రాక :1997
పెట్టుబడి:1,804 కోట్లు
మౌళికసదుపాయాలు: రంజన్‌గోన్ వద్ద ఫ్యాక్టరీ
ఉద్యోగులు: 1,200
ఎగుమతులు: 135
దేశీయ అమ్మకాలు: 5,655
సేల్స్ నెట్ వర్క్: 60 మంది డీలర్ల

నిస్సాన్

మార్కెట్ షేర్:1.9%
భారత్‌లోకి రాక :2005
పెట్టుబడి:రూ.6,100 కోట్లు
మౌళికసదుపాయాలు: తమిళనాడులో ఫ్యాక్టరీ, పరిశోధనా కేంద్రం
ఉద్యోగులు:15,000
ఎగుమతులు:1,09,459
దేశీయ అమ్మకాలు:57,300
సేల్స్ నెట్ వర్క్: 174 నగరాల్లో 279 సేల్స్ మరియు సర్వీసు కేంద్రాలు

అమలు కాని హామీలు

- కనీస వేతనాలు కరువు
- శ్రమ దోపిడీకి గురవుతున్న విఆర్ఎలు
- సమస్యలపై స్పందించని ప్రభుత్వం

విఆర్ఎల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గ్రామ స్థాయిలో పంచనామాల నిర్వహణ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు అవసరమైన గ్రామస్థాయి సమాచారాన్ని సేకరించి ఇవ్వడంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (విఆర్ఎలు) కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ సమావేశాల నిర్వహణ, గ్రామాల్లో అధికారుల పర్యటన సందర్భంగా సహాయసహకారాలు అందిస్తున్నారు. ఇన్ని బాధ్యతలను నిర్వహిస్తోన్న వీరు కనీస వేతనాలకు నోచుకోవడం లేదు. గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు.

శ్రీకాకుళం జిల్లాలో 1100 గ్రామ పంచాయతీలుండగా 1718 మంది విఆర్ఎలు పనిచేస్తున్నారు. కనీస వేతనాలకు నోచుకోక శ్రమ దోపిడీకి గురవుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఫీజులు పెరుగుతున్నా వారి వేతనాలు పెరగడం లేదు.

010 పద్దు రద్దుతో తిప్పలు

విఆర్ఎలకు 2014 ఫిబ్రవరి వరకూ 010 పద్దు కింద వేతనాలందేవి. దీనివల్ల బడ్జెట్ విడుదలతో సంబంధం లేకుండా ప్రభుత్వోద్యోగుల మాదిరిగా ఏ నెల జీతం ఆ నెల అందుకొనేవారు. ఆ తర్వాత ప్రభుత్వం వీరిని 010 పద్దు నుంచి తప్పించింది. దీంతో బడ్జెట్ విడుదల అయితేనే వీరికి వేతనాలు అందుతాయి. పద్దును పునరుద్ధరించి తమకు ఏ నెల జీతం ఆ నెల చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విఆర్ఎలు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు.ఇతర ఉన్నత స్థాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎంప్లాయిడ్ కోడ్ నమోదు చేయాల్సి ఉంటుంది. కాని విఆర్ఎలకు కోడ్‌ను కేటాయించకపోవడంతో ఉన్నత స్థాయి అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధికారంలోకొస్తే విఆర్ఎలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని, గౌరవ వేతనాన్ని రూ.6,400 నుంచి రూ.15 వేలకు పెంచుతామని 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకొచ్చి మూడేళ్లు పూర్తయినా వీటిని నెరవేర్చలేదు. తెలంగాణ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని విఆర్ఎలకు కనీస వేతనం రూ.10,500 ఇస్తోంది. మన రాష్ట్ర విఆర్ఎలకు వేతనాలు పెంచేందుకు చంద్రబాబు ముందుకు రావడం లేదు.

వ్యవసాయ అభివృద్ధి పనులకు ఆమోదం

ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి దామోదరనాయుడు

ప్రజాశక్తి- అనకాపల్లిటౌన్ (విశాఖ)

ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో పరిశోధనా కేంద్రాల నిధుల కేటాయింపులో ఉత్తర కోస్తా, రాయలసీమ ప్రాంతాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆచార్య ఎన్‌జి.రంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దామోదరనాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్ఎఆర్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురువారం నిర్వహించిన పాలక మండలిలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ప్రధానంగా రాజమండ్రిలో ఇంజినీరింగ్ సబ్ డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లా విజయరాయ్‌లో మొక్కజొన్న పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. దీని కోసం తాత్కాలికంగా ఐదుగురు శాస్త్రవేత్తలతో కూడిన టీమ్‌ను పంపిస్తున్నామని, పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో తాము సూచించే సూచనలు పాటిస్తే అతి తక్కువతో వ్యవసాయం చేసి రైతు ఎక్కువ దిగుబడి పొందుతాడని, తద్వారా ఆత్మహత్యలు తగ్గుతాయని చెప్పారు. రైతులకు పంట పండించే సమయంలో ప్రధానంగా కూలీల సమస్య తీవ్రంగా ఎదుర్కొంటున్నారని, దీనిని అధిగమించేందుకు యాంత్రీకరణ వైపు దృష్టి సారించాలని సూచించారు.

కాంగ్రెస్ గోభక్షణ పార్టీ

సోమువీర్రాజు విమర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కాంగ్రెస్ గోభక్షణ పార్టీ అని, అందుకే పతనమైందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎంఎల్‌సి సోము వీర్రాజు ఆరోపించారు. ప్రధాని మోడీ మూడేళ్ల పాలనపై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో శుక్రవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఆవును తినే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో ఉండటం వల్లే మతిభ్రమించి బిజెపిని విమర్శిస్తున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఈ మూడేళ్లలో అనేక కేంద్ర పథకాలు వచ్చాయన్నారు. పదేళ్లు కేంద్రమంత్రిగా పనిచేసిన పల్లంరాజు జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నాశనం చేస్తే బిజెపి అభివృద్ధి చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కామన్‌వెల్త్ క్రీడలు, 2జీ స్పెక్ట్రమ్, బొగ్గు తదితర కుంభకోణాలు జరిగాయన్నారు. నిరాశా నిస్పృహల మధ్య ఉన్న కాంగ్రెస్ మోడీపై బురద జల్లుతోందన్నారు.

చెత్త రీసైక్లింగ్‌కు టెండర్లు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం శ్రీకాకుళం జిల్లా-తిరుపతి

రాష్ట్ర వ్యాప్తంగా 110 మున్సిపాల్టీల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా కంపోస్టు, రీసైక్లింగ్‌కు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సభ్యులు, క్యూబ్ బయోఎనర్జీ ఏజెన్సీ ప్రతినిధులు రాజ్‌బహదూర్, దీపిక తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని సయ్యద్ ఖాన్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ రవిబాబుతో కలిసి శుక్రవారం వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తొలివిడతగా 21 మున్సిపాలిటీల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఇందులో ఇచ్ఛాపురం మున్సిపాల్టీ ఉందని తెలిపారు. మున్సిపాల్టీలో రోజువారీ సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో నిల్వ చేస్తారని, సంబంధిత ఏజెన్సీ కంపోస్టు, రీసైక్లింగ్ చేస్తుందని చెప్పారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఈ బాధ్యతను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించినట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని చెప్పారు. ఇచ్ఛాపురం మున్సిపాల్టీలో సంబంధిత ఏజెన్సీకి 2.35 ఎకరాలు అప్పగించనున్నామని తెలిపారు. చెత్తను సేకరించి అప్పగించడమే మున్సిపాలిటీ బాధ్యతని, నిర్వహణ బాధ్యత సంబంధిత ఏజెన్సీదేనని చెప్పారు.

చెత్త తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు రామాపురంలో ఉద్రిక్తత - పోలీసు పికెట్

తిరుపతి నుంచి రామచంద్రాపురం మండలం రామాపురానికి తరలించే చెత్తను తమ గ్రామానికిగాక డంపింగు యార్డుకు తరలించాలని మూడు రోజులుగా ఆ గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. శుక్రవారం డంపింగు యార్డు వద్ద ఎనర్జీ ప్లాంటు ఏర్పాటుకు స్థల సేకరణకు దిగిన రెవెన్యూ అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. యార్డును తొలిగించే వరకూ ఆందోళన విరమించే ప్రసక్తి లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో మూడు రోజుల నుంచి తిరుపతిలో 600 టన్నులకు పైగా చెత్త పేరుకుపోయింది.

తమ గ్రామానికి చెత్త తరలించడం వల్ల తమ ఊరితోపాటు రామాపురం, నడవలూరు, కమ్మపల్లె, గంగిరెడ్డిపల్లె, దుర్గ సముద్రం గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితమై అంటు వ్యాధులు ప్రబలు తున్నాయని రామాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
(CIN: L24239AP2005PLC047518)

NOTICE

Notice is hereby given that the Twelfth **Annual General Meeting** (**"AGM"** or "Meeting") of the Members of M/s. Laurus Labs Limited ("The Company") will be held on Wednesday, July 12, 2017 at 10.30 am in Oyster Hall, Waltair Club, Opp. Government Circuit House, Siripuram, Visakhapatnam - 530 003.

Notice of the Meeting setting out the ordinary and special business to be transacted at the Meeting together with the Annual Report of the Company for the Financial Year 2016-17 which inter-alia comprises Audited Standalone and Consolidated Financial Statements for the year ended March 31, 2017, Auditors' and Directors' Reports thereon, Corporate Governance Report etc. have been sent to the members, whose names appear in the Register of members/depositories as at closing hours of business on Friday, the June 9, 2017. The said Notice and Annual Report have been sent **by e-mail** to those members who have registered email address with the Company/Depository Participant(s) and **by courier** to those members who have not registered their e-mail address with Company / Depository Participant(s).

The Notice and Annual Report can also be downloaded from our website: www.lauruslabs.com. All the documents pertaining to the items of business to be transacted at the AGM are available for inspection at the Corporate Office of the Company during business hours on any working day up to the date of AGM.

A member entitled to attend and vote at the AGM is entitled to appoint a Proxy to attend and vote on a poll instead of himself and the Proxy need not be a member of the Company. The instrument of Proxy in order to be effective must be deposited at the Registered Office of the Company, duly completed and signed, not less than 48 hours before the commencement of the meeting. Proxies submitted on behalf of Companies, Societies etc., must be supported by an appropriate resolution/authority as applicable.

In compliance with the provisions of Sec.108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management & Administration) Rules, 2014, as amended, and Regulation 44 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company is pleased to provide its members the facility to exercise their right to vote through electronic voting system on the items of business set out in the Notice of the 12th AGM to be held on July 12, 2017. The members may cast their votes using an electronic voting system from a place other than the venue of the Meeting (remove e-voting). The remote e-voting will commence at 09.00 A.M on July 9, 2017 and will end at 05.00 P.M on July 11, 2017. The remote e-voting will not be allowed beyond the aforesaid time and date and the remote e-voting module after 5 pm on July 11, 2017 will be disabled by Karvy Computershare Private Limited ("Karvy"), the agency engaged by the Company to provide e-voting facility to the members. A person, whose name appears in the Register of Members/Beneficial Owners as on the cut-off date i.e. Friday, July 7, 2017, only shall be entitled to avail the facility of remote e-voting/voting at the meeting. The Register of Members and Share Transfer Books of the Company will remain closed from July 10, 2017 to July 12, 2017 (both days inclusive) for the purpose of payment of dividend.

Any person who becomes member of the Company after despatch of the Notice of the Meeting and holding shares as of the cut-off date may obtain User ID and password inter alia sending a request at einward.ris@karvy.com or may call Karvy's toll free number 18003454001. The detailed procedure for obtaining User ID and password is also provided in the Notice of the meeting which is available on Company's website and Karvy's website. If the member is already registered with Karvy for e-voting, he can use his existing User ID and password for casting the vote through remote e-voting.

The communication relating to remote e-voting inter alia containing User ID and password has been sent to the members along with Notice of the Meeting.

The members who have cast their vote by remote e-voting may attend the meeting but not be entitled to cast their vote again.

The facility for voting through polling paper shall be made available at the meeting and members attending the Meeting who have not cast their vote(s) by remote e-voting will be able to exercise their right to vote at the Meeting.

The contact details for addressing e-voting queries/grievances are as follows:

Shri KS Reddy, Asst. General Manager, Karvy Computershare Private Limited, Karvy Selenium Tower B, Plot No. 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad - 500 032; Phone No.+91-40-67162222 Toll-free No.1800-3454-001; E-mail: einward.ris@ karvy.com

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : 17.06.2017

Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary & Compliance Officer